# కలియుగ సీత





ఆదరా బాదరా స్టేషనికి చేరిన జానకి- రైలు గంటన్నర లేటని తెలియగానే హతాశురాలైంది. ఒక గంటన్నర ప్లాటుఫారంమీద గడపడం అంటే - అందులో ఈ పరిస్థితిలో ఎంత ఇబ్బందో గుర్తు రాగానే ఆమెకి నీరసం ముంచుకు వచ్చింది. తెల్సిన వాళ్లెవరన్నా కనిపిస్తే అడిగే ప్రశ్నలకి జవాబులు చెప్పడం ఎంత కష్టం? ఎక్కడికి ప్రయాణం- మీ రొక్కరేనా- మీ వారేరి- వగైరా వగైరా ప్రశ్నలకి జవాబులు చెప్పడం ఎంత చిరాకు కాని, తప్పదు. జానకి చిరాగ్గా ప్లాట్ ఫాం బెంచీమీద కూలబడింది. తెల్సిన వాళ్లెవరూ కనపడకూడదని దేముళ్లకి మొక్కుకుని ఫెమీనా వెనకాతల మొహం చాటు చేసుకుంది.


ఆ దేముడు జానకి మొర ఆలకించలేదు. ముఖ్యంగా ఎవరి కంటయితే పడకూడదనుకుందో ఆ వ్యక్తి చూడనే చూశాడు.

డి. కామేశ్వరి

దూరంనించి జానకిని చూసి పెద్ద అంగలేసుకుంటూ నడిచి వచ్చేశాడు సుధాకర్. 'హలో.... హలో....ఏమిటది. హఠాత్తుగా ఎక్కడికీ ప్రయాణం?' హడావిడిగా దగ్గరకి వచ్చి పలకరించాడు. జానకి తలెత్తి బలవంతంగా నవ్వింది. "ఏమిటంత హఠాత్తుగా బయలుదేరారు, ఎక్కడికి-ఎందుకు - క్విక్- జవాబు చెప్పండి" జానకి పక్కన సూట్‌కేస్, బాస్కెట్ చూస్తూ ఆశ్చర్యంగా అడిగాడు. 'అరే, ఏమిటలా వున్నారు. ఎవరికైనా వంట్లో బాగులేదా?' జానకినించి జవాబు రాకుండానే ప్రశ్నలమీద ప్రశ్నలు కురిపించాడు.

"ఊరికెడుతున్నాను. అమ్మకి వంట్లో బాగులేదు, టెలిగ్రాం వచ్చింది." పొడిగా అంది జానకి.

"అరె, ఎప్పుడు-ఏడుగంటలవరకు ఇక్కడేవున్నాగా- తరువాత వచ్చిందా-ఆదుర్దాగా అడుగుతూ 'రామం ఏడీ?' చుట్టూ చూస్తూ అడిగాడు.



జానకి మొహం తిప్పుకుంటూ 'రాలేదు' అంది. సుధాకర్ ఆశ్చర్యంగా చూచాడు.

"అదేమిటి?" రాకపోవడం ఏమిటి-?

"ఏం. ఆయనగారు వచ్చి రైలెక్కిస్తేగాని ఎక్కలేనని నీ ఉద్దేశం?"

"అదికాదు- అదికాదు- మీరు ఊరికి వెడ్తూంటే- అందులో రాత్రి ట్రైన్, వచ్చి రైలెక్కించకుండా ఏం చేస్తున్నాడు. అంత రాచకార్యం ఏం వెలగబెడ్తున్నాడు?" సుధాకర్ అపనమ్మకంగా అడిగాడు.

"ఏమో మీ మగ మహారాజులకి పని వుంటుందో మాకేం తెలుస్తుంది?" జానకి నవ్వింది. ఆ నవ్వు పేలవంగా వుందని. ఆమె ఎంత నవ్వినా ఆమె కళ్లల్లో విషాదపు నీడలు. ఆమె మాటల్లో ఓ రకం విరక్తి సుధాకర్ పట్టేశాడు. ఆమెవంక తదేకంగా చూస్తూ 'ఏం జరిగింది వదినగారూ- నిజం చెప్పండి" అన్నాడు.

"బలేవాడివే. ఏం జరుగుతుంది?'

"కాదు. మీరు అబద్ధం ఆడినా మీ మొహం అబద్ధం ఆడదు. నిజంగా మీ అమ్మగారికి వంట్లో బాగులేక వూరువెడ్తూంటే రామం కనీసం రైలెక్కించడానికైనా రాలేదంటే నేను నమ్మను. కనక నిజం చెప్పండి" సూటిగా అడిగాడు. జానకి జవాబివ్వకుండా మొహం తిప్పుకుంది. ఆమె మౌనం అతనికి అర్థమైంది.

"ఓహో.... ప్రణయకలహమా - వాడితో దెబ్బలాడి అలిగి పుట్టింటికి పారిపోతున్నారన్నమాట!" వేళాకోళంగా అన్నాడు సుధాకర్. జానకి చివ్వున రోషంగా తలెత్తింది. "పారిపోవడంలేదు. వెళ్లగొట్టబడ్డాను' అంది కటువుగా. సుధాకర్ తెల్లబోయాడు. 'ఏమిటి మీరంటున్నది?'

"ఆ. అవును. చదువుకున్నవారు, సంస్కారులు. అభ్యుదయ వాదులు అయిన మీ ఫ్రెండుగారు- అదే నా భర్తగారిచేత ఇంట్లోంచి వెళ్లగొట్టబడ్డాను. ఏం ఇంకా నమ్మలేవా?' ఆవేశంగా అంది జానకి. సుధాకర్ మొహం పాలిపోయింది. కలవరంగా చూచాడు. "హాస్యం ఆడుతున్నారా- నిజమా ఇది?" అపనమ్మకంగా అన్నాడు.

"హాస్యం. రాత్రి పదిగట్టుకుని రైల్వేప్లాట్‌ఫారంమీద నీతో హాస్యాలాడడానికి రాలేదు" జానకి తీవ్రంగా అంది. సుధాకర్ మొహం నల్లబడింది. నిలబడే శక్తిలేనివాడిలా ఆమె పక్కన కూలబడ్డాడు. "నాకేం అర్థం అవడంలేదు. సరిగా చెప్పండి వదినగారూ."

"చెప్పడానికి ఏముంది సుధాకర్. మీ మగవాళ్ల అనుమానాలకి అహంకారానికి మీ మగవాళ్ల జులుంకి ఎన్ని యుగాలు గడిచినా మేము తల వగ్గాల్సిందే గదా! అలనాటి సీత మొదలు ఈనాటి జానకి వరకు ఇది తప్పలేదు." జానకి మొహం ఎర్రబడింది. ఆమె కళ్లల్లో నీరు తిరిగింది. సుధాకర్ చప్పున ఆదుర్దాగా ఇటు అటు చూచాడు.

"వదినగారూ- ప్లీజ్ ఇంటికి పదండి. రామం ఏదో కోపంతో తొందరపడి ఏదో అని వుంటాడు. ఆమాత్రం దానికోసం మీరూ ఇంత తొందరపడడం బాగులేదు ప్లీజ్ రండి. నేను తీసుకువెడుతాను. వాడిని చీవాట్లు పెడతాను." జానకి విసురుగా తల తిప్పింది. "ఈ మాత్రం- అంటే ఏమాత్రం అని నీ ఉద్దేశం?" జానకి గొంతులో కరకుదనానికి, ఆమె కళ్లల్లో కోపానికి బిత్తరపోయాడు సుధాకర్. ప్లాట్‌ఫారం ఎంత సందడిగా వున్నా- జనం ఎవరి గోలలో ఎవరున్నా జానకి గొంతులో తీవ్రత కొందరిని ఆకర్షించి తలలు తిప్పి వింతగా చూశారు. జానకి చప్పున సిగ్గుపడి తలదించుకుంది. ఆవేశాన్ని బలవంతంగా దిగమింగింది. సుధాకర్ ఏం మాట్లాడాలో తెలియనివాడిలా కూర్చుండిపోయాడు, పరిస్థితి తనూహించిన దానికంటె సీరియస్‌గానే వుందనిపించింది. కాని- కాని, ఎంత స్నేహితులైనా వారి స్వంత విషయాలలో తనెలా కలుగచేసుకోగలడు అలా అని పట్టనట్టు మాత్రం ఎలా వూరుకోడం? రామంతో స్నేహం ఈ నాటిదా? జానకిలో మాత్రం ఆమె పెళ్లయివచ్చిన దగ్గరనించి స్వంత వదినగారిలా గౌరవించాడు, అభిమానించాడు. అలాంటిది చూస్తూ, తెలిసికూడా తనని కాదన్నట్టు ఎలా వూరుకోగలడు? ఇద్దరిమధ్య అసలేం జరిగింది? జానకి స్థిమిత పడడానికి ఒక నిమిషం 'టైమిచ్చి' గొంతు తగ్గించి, "అసలేం జరిగిందో సరిగా చెపుతారా వదినగారూ" స్థిరంగా అడిగాడు.

"సుధాకర్, ప్లీజ్ ఆ విషయం వదిలేయి. ప్రస్తుతం నేను మా యింటికి వెడుతున్నాను. తరువాత- తరువాత ఏదో ఆ మాత్రం

ఉద్యోగం దొరక్కపోదు. ఆ మాత్రం నా బతుకు నేను బతకగలనని నమ్మకం వుంది'' జానకి బింకంగా అంది.

''నన్నింకా చంపద్దు. అసలేం జరిగిందో చెపుతారా- ఇంటికి వెళ్లి రామాన్ని అడిగి రమ్మంటారా, రైలుకి ఇంకా గంట టైముంది.''

''హుం- చెపితే భరించలేవు సుధాకర్. అర్థం అయిందా- ఇంకా నన్ను రెచ్చగొట్టకు. అయినా అయినవారే కాదన్నప్పుడు నీ కెందుకీ తాపత్రయం. సుధాకర్ అనవసరంగా మా మధ్య రాకు నా దారిన నన్ను పోనీ, నా ఖర్మగాకపోతే యీ రైలు కలా ఆలశ్యం అవాలా. పిల్చినట్టు వేళకి నీవు రావాలా'' విసుగ్గా అంది జానకి.

సుధాకర్ 'సరే చెప్పకండి. నేను వెడుతున్నాను. వాడ్ని నాలుగు తగిలించి యీడ్చుకు వస్తాను.''

''వెళ్లు. నామీద చల్లిన పేడనీళ్లు యింకా తడిగిలే వుంటాయి నీవూ చల్లించుకో. 'పరవాలేదు మీకోసం ఆమాత్రం సహించగలను' అతని అభిమానానికి జానకి చలించింది. ''సరే చెప్తున్నావా- నేను యింట్లోంచి వెళ్ళవలసివచ్చిన కారణం ఏమిటో తెలుసా- నీవే'' జానకి ఒక్కొక్క మాట వత్తి పలికింది. సుధాకర్ చకితుడయ్యాడు. 'నేనా' అయోమయంగా చూసాడు. ''ఆ.... ఇద్దరి మధ్య ఏదో వుందని ఆయన అనుమానం. ఏం ఇంకా విడదీసి చెప్పాలా,'' సుధాకర్ దిమ్మెరపోయాడు. ఒక్కక్షణం మాట్లాడలేకపోయాడు. అతని మొహంలో రక్తం పొంగింది. 'నిజంగా... నిజంగానా.... అలా రామం అన్నాడు, నిజంగా యింత నిందవేసాడా'' వెర్రివాడిలా చూస్తూ అన్నాడు.

''ఆహా. అక్షరాలా. సుధాకర్ నీవు నేను ఎన్నడన్నా హద్దు మీరి ప్రవర్తించామా, జానకి గొంతు వణికింది. సుధాకర్ ఆశ్చర్యంగా చూస్తున్నాడు'' ఆయనేగా అసలు నా సగం ప్రాణం ప్రాణమిత్రుడు అంటూ యింటికి తీసుకొచ్చింది, టిఫిన్లు, కాఫీలు, భోజనాలు పెట్టించింది ఆయనేగా- యిప్పుడు- ఇప్పుడిలా-'' మ చెత్తిన ఆవేశం ఆమె గొంతుని నొక్కేసింది.

తలుచుకున్న కొద్ది జానకి మనసు ఉడికిపోతూంది. అవమానంతో ఆవేశంతో ఆమె రక్తం సలసల మరుగుతూంది. ఏ మనిషిలో ఇంత అనుమానం, అసూయ వున్నప్పుడు తన స్నేహితుడు, నా సగం ప్రాణం అంటూ యింటికి తీసుకొచ్చి పెళ్ళానికి పరిచయం చేయడం ఎందుకు? తన నెత్తికెక్కించి టిఫిన్లు, కాఫీలు, భోజనాలు పెట్టించి. సినిమాలు షికార్లు తమతో సమంగా ఆనాడు తిప్పింది అయనేగా, యింట్లో వ్యక్తిగా చనువుగా తిరుగుతూంటే తను మాట్లాడకుండా ఎలా వుంటుంది. అక్కడికీ కొత్తలో ''బెడ్ రూముకి కూడా తీసుకొస్తారెందుకు'' అంటే 'ఆ, మామధ్య అలాంటి తేడాలులేవు' అన్న పెద్దమనిషి యిలా మారిపోతాడని తనకేం తెలుసు. వదినగారు వదినగారు అంటూ చనువుగా నవ్వుతూ, జోక్సు వేస్తు యింట్లో తిరిగే అతనితో తను ముభావంగా ఎలా వుండగలుగుతుంది. అయినా ఆయనంత ప్రాణస్నేహితుడు అన్న అతన్ని తనెలా కాదంటుంది. అందుకే చనువు, అభిమానం పెంచుకుని ఫ్రీగా అతనితో మాట్లాడడం, పేకాడ్డం, అన్నీ చేసింది హాస్యంగా 'మరిది లక్ష్మణుడా' అని పిలుస్తూ- అలాంటి తమిద్దరిని ఎంతమాట అన్నాడు? అసలు తను కనిపెట్టలేకపోయిందిగాని మూడునెలలుగా ఆయన మూతి ముడుచుకోడానికి, సుధాకర్‌తో ముభావంగా వుండడం, ఏదన్నా అంటే వ్యంగ్యంగా ఎత్తిపొడవడం వగైరా అనర్థం తను తెలుసుకోలేకపోయింది. తెలుసుకున్నాక జాగ్రత్తపడింది. కాని యివేవి తెలియని నిష్కపటంగా నిర్మలంగా చనువుగా వుండే సుధాకర్‌ని ఒక్కసారిగా ఏం చెప్పి దూరం చెయ్యగలదు. రామంలో మార్పు అర్థం చేసికొని సుధాకర్ అమాయకత్వానికి, రామం అసూయ అనుమానాల మధ్య గత నెలరోజులుగా నలుగుతూనే వుంది. ఆఖరికి యీరోజు ఆయన పూర్తిగ బయట పడ్డాడు. విజస్వరూపం చూపించారు. సాయంత్రం జరిగినది గుర్తుకొచ్చి జానకి వళ్ళు మరింత ఉడికింది.

ఆరోజు రామం మామూలుకంటె ఆలశ్యంగా వచ్చాడు ఆఫీసు నించి. ''ఏం యింతాలశ్యం అయింది'' అంది మామూలుగా జానకి.

''తొందరగావస్తే నీకు అడ్డుకాదూ- వచ్చి యింట్లో జరిగే భాగవతం చూడకుండా వుండాలని ఆలశ్యంగా వచ్చాను'' రామం వ్యంగ్యంగా అన్నాడు. జానకి తెల్లపోతూ 'ఏమిటీ:' అంది. రామం కటువుగా ''అర్థం కాకపోవడానికి నేను తెలుగే మాట్లాడుతున్నాను'' అన్నాడు. జానకి మొహం ఎర్రబడింది. ''ఏదో పాపం నేను ఆలశ్యంగా వస్తే నష్టం, కష్టం అన్నట్టు నటించాను. నీకు తోడు, కంపెనీ యివ్వడానికి సుధాకర్ వున్నాడుగా. ఇంక యీ మొగుడి రాకపోకలు గురించి నీ కెందుకు బాధ. నాకంతా తెలుసు, నీ నటన నా దగ్గరకాదు''కటువుగా అన్నాడు. జానకి మొహం ఎర్రబడింది. ''మీరేం మాట్లాడుతున్నారో తెలుసా- సుధాకర్ గురించా మీ యీ అనుమానం. ఇందుకా ఈమధ్య ఈ మూతి ముడుచుకోడాలు దెప్పుళ్ళు- హూ- యిప్పటికైనా మీ అసలు స్వరూపం బయటపెట్టారు. థేంక్స్- కాని పాపం ఒక సంగతి మరిచిపోకండి. సుధాకర్‌ని తీసుకొచ్చింది. ప్రాణస్నేహితుడంటూ నానెత్తిన ఎక్కించింది. పక్కలుమీద సయితం పడుకోబెట్టింది మీరన్న సంగతి గుర్తించండి-' జానకి తీవ్రంగా అంది.

''వాడిని పక్క ఎక్కించాను కాని. వాడితో నిన్ను ఎక్కమనలేదు'' రామం హేళనగా అన్నాడు. జానకి కళ్ళు నిప్పులు చెరిగాయి. ఆగ్రహావేశాలతో ఒక్క నిమిషం మాట్లాడలేకపోయింది. అవమానం, అసహ్యం ఆమెని ముంచెత్తాయి. తిరస్కారంగా చూసింది. ''ఛీ.... ఛీ.... మీరింత నీచంగా మాట్లాడగలరని, ఇంత కుసంస్కారులని ఎప్పుడూ అనుకోలేదు.''

''సంస్కారం అంటే పెళ్ళాన్ని మరో మగాడికి అప్పగించడం అనుకోను, అంత సంస్కారం, సహృదయత నాకు లేదు.

''ఆపండి యింక. చాలు మీరు మరేం చెప్పక్కరలేదు- మీలాంటివారితో మాటలు యింక అనవసరం నాకు- నన్ను గురించి యింత నీచంగా మాట్లాడగలిగిన భర్తని నేను క్షమించలేను. భార్య నీతినిజాయితీ లేనిదని మీరనుకున్న తర్వాత యింక మనమధ్య మాటలు అక్కరలేదు. భార్యాభర్తల సంబంధమూ అక్కరలేదు.'' జానకి తీవ్రంగా అంది.

జానకి నోట సంగతి విన్న సుధాకర్ మొహం పాలిపోయింది. 'వదినగారూ మీరు చాలా తొందరపడ్డారు, కనీసం మీరయినా కాస్త

ఓర్పు వహించాల్సింది- ఇంత తొ ందరపడి యిల్లు వదలాల్సింది కాదు. నచ్చచెప్పాల్సింది.''

''అంతా విని కూడా ఈ మా ఎలా అంటున్నావు సుధాకర్. అంత నీచంగా ఆయన మాట్లాడాక కు ా ఆత్మగౌరవం, ఆత్మాభిమానం వదలి ఆయన కాళ్లు పట్టుకుని తప్పై ుకపోయినా తప్పయింది నాధా అని ప్రార్థించాలంటావా?'' జానకి ఆ ేశంగా అంది.

''అదికాదు.''

''ఏదికాదు. ఇదేం సినిమా, న లాకాదూ. ఏదో రెండు మాటలు పక్కవించి వినో- ఏదో చూసి పెళ ్ని అనుమానించి ఇంట్లోంచి వెళ్ళగొట్టడానికి, ఆవిడ దీనాతిదీనంగా ార్థించి విఫలురాలై అష్టకష్టాలు పడడానికి మనిద్దరి మధ్య ఏదో వు నడానికి ఆయన ఏంచూశారు- విన్నారు? మనం నవ్వుతూ మాట్లా ుకోడం ఒక తప్పా- కలిసి పేకాడడం మరో తప్పా- నిజంగా ే మన అపరాధాలయితే భార్య అంత పరాయి పురుషుడితో మాట్లా ూడదన్నప్పుడు నిన్ను ఇంటికి రమ్మనడం ఎందుకు- హూ- ఈ మ ుకి భార్య సోషల్‌గా వుండాలి- కాని మరో మగాడితో మాట్లాడితే సహించలేరు. ఇదీ యీనాటి మగాళ్ళవరస- కాని మొగుడు అన ూనపడి హింసిస్తే సహించి పాదాలచెంత పడివుండనీయండి అ ప్రార్థించడానికి నేను అంత పతివ్రతనూ కాదు- అంత ఆత్మాభి నం లేనిదాననుకాను. ఆయన తప్పు ఆయన తెలుసుకునేవరకు నేన ఆయనని క్షమించను. ఆయన తప్పు ఆయన తెలుసుకోకపోతే పర లేదు. నా బతుకు నేను బతక గలనన్న ఆత్మవిశ్వాసం నాకుంది. ుతేగాని నామీద నమ్మకం లేని భర్తతో, నన్నను మానించి అవమానించిన భర్తని గౌరవించడం మాత్రం నావల్లకాదు. అందుకే యీ ప్రయాణం'' జానకి దృఢంగా అంది.

''రామ?- రామం ఏం అనలేదా మీరు వచ్చేస్తూంటే?'' జానకి అదోలా నవ్వింది.

''నీవెంత పిచ్చివాడివి సుధాకర్? మగమహారాజా. ఒకవేళ మనసులో వున్నా పైకి అంటారా- అహం విడిచి భార్యని వుండమని బతిమిలాడుతారా? అసలు ఆయన ఈ వ్యవహారం ఇంత దూరం వస్తుందనుకోలేదు అనుకుంటా. అందుకే నేను ఇల్లు వదలు తున్నానని తెలుసుకోగానే కలవరపడ్డారు. అది పైకి కనిపించకుండా వుండాలని తంటాలుపడ్తూ- ఇదంతా నేను చదువుకున్నదాన్నని, ఉద్యోగం చేసుకుబ్రతికే ధైర్యం వుందిగనక ఇలా అహంకారంగా ప్రవర్తిస్తున్నానని, మొగుడంటే లెక్కలేదని ఏవేవో ఉక్రోషంగా అన్నారు. ఇల్లు కదిలితే మరి ఇంట్లో ప్రవేశం వుండదని బెదిరించారు. కేకలు వేశారు. కాని నేను నిజంగా వచ్చేస్తూంటే ఇంకా ఆయనకి నమ్మకమే నాలుగురోజులు పుట్టింట్లో వుండివస్తానని. మొగుడ్ని కాదని బతికే ధైర్యం నాకు లేదని ఆయనకి చాలా నమ్మకం అనుకుంటా. అందుకే వ్యంగ్యంగా 'వెళ్ళు-వెళ్ళు నాలుగురోజుల్లో పుట్టింటివాళ్ళు తరిమేస్తే అప్పుడు ఎవరుగతో తెలుస్తుంది' అన్నారు.''

సుధాకర్ వ్యధాచిత్తుడై 'ఇదంతా నావల్లే జరిగింది. నేనొక స్టుపిడ్‌ని. వాడనుమాన పడతాడనేనా గ్రహించలేదు. వాడు మూడీగా వున్నప్పుడైనా అర్థం చేసుకోకుండా ఫూలిషిగా ప్రవర్తించాను. పవిన


## ?ా దీపావళి కానుక

సొగసైన భాషల , సొంపైన తెలుగు నుడికారంతో - ?లో ఒకరుగా మీతో ముచ్చటిస్తున్నట్టు శ్రీ నార్ల ''అత్తా కోడళ్ళ'' నుంచి కాకి కోయిల'' వరకు- ''గొడుగుల'' న ?చి ''మతిమరపు', వరకు, ''ఇడ్లీ ?గ్విజయం'' నుంచి ''కవుల ధ.ం?'' వరకు వ్రాసిన

42 వ్యా?ల సంపుటి

కొత్తా - పాతా


వెల : ప రూపాయలు

ఈ పుస్తకం గురించి —

''ఇవి 1935-1965 సంవత్సరాల మధ్య అప్పుడప్పుడు ఏదో ఒక తత్క్షణ ప్రేరణతో వ్రాసిన వ్యాసాలు. ఈ వ్యాసాలలో మొదటి పద్నాలుగు పుస్తకరూపంలో వెలువడడం ఇదే ప్రథమం- తక్కినవి ''మాటా-మంతీ'', ''పిచ్చా-పాటీ'' అనే పేర్లతో 1951 లో వెలువడ్డాయి. కొత్త వ్యాసాలతో పాటు పాతవికూడా వున్నాయి గనుక ఈ సంకలనం పేరు-

''కొత్తా - పాతా''

నవోదయ పబ్లిషర్స్ విజయవాడ-2 గుంటూరు-2




గారూ యిప్పుడే వస్తా- వాడికి నచ్చచెప్పి వాడ్ని ంటబెట్టుకు వస్తా-' అన్నాడు. జానకి కఠినంగా 'నీవు ఆయనదగ్గరికి డితే నామీద వట్టే- నీ సిఫార్సులు నా కవవసరం' అంది.

సుధాకర్ దీనంగా చూశాడు. 'వదినగ రా- ఇద్దరూ కలిసి నన్నెందుకిలా హింసిస్తారు. నా కారణంగా ు కాపురం ఇలా అయితే నన్ను నేను ఎలా క్షమించుకోను- ఏ వెయ్యకుండా ఎలా ఊరుకోమన్నారూ!' కన్నీళ్ళ పర్యంతం అయ్యా సుధాకర్.

"సుధాకర్ యీ పరిస్థితిలో నీవు చె తేమాత్రం ఆయన తలకెక్కుతుందనుకుంటున్నావా? లాభంలేదు. న ురించి నీవేం బాధ పడకు. నేనేం చచ్చిపోను- మా ఇంటికి వెడ్తున్నా ు. రేపు కాకపోతే కొన్నాళ్ళకి ఏదో ఉద్యోగం దొరక్కపోదు. ఈలో మావాళ్లు తరిమేయ రనుకుంటాను." నవ్వింది పేలవంగా జానకి. ుధాకర్ ఆమెవంక ఒక్క క్షణం అలా చూస్తూండిపోయాడు. తరు త ఏదో నిశ్చయం చేసుకున్నవాడిలా పెదాలు బిగపట్టి 'నా కారణంగ మిమ్మల్ని వంటరి అవనీయను. ఆ ఫూల్, ఆ స్టుపిడ్ అన్నమా ు నిజం చేద్దాం. లేవండి. నా రూమ్‌కి రండి. నేనున్నన్ని రోజుల మీకేలోటు రాదు. రండి' ఆవేశంగా అంటూ లేచి పిల్చున్నాడు. జ కి చకితురాలైంది ఒక్కక్షణం "మతిపోతూంది నీకు. ప్లీజ్. ఇంటి వెళ్ళు సుధాకర్." జానకి తల తిప్పుకుంది. "ఊహూ. పదండి. రావ ందే మీరు" చిన్న పిల్లాడిలా మంకుగా అన్నాడు.

"ఆయన అన్నదంతా నిజమనుకునే వకాశం ఆయనకి ఇస్తాననుకున్నావా? సుధాకర్ లోకం దృష్టిలో మన ోషులుగా నిలబడ డానికి ఎంతమాత్రం ఒప్పుకోను. ఇంకెవరన్నా రవాలేదు. నీతో మాత్రం సారీ అదిగో ట్రైను వస్తూంది. గుడ్‌బై మరిచిపో నన్ను" జానకి దిగ్గున లేచి నిలబడింది. వెనక్కితిరిగి చూ నైనా చూడకుండా రైలుఎక్కిన జానకిని తీసుకుని కదిలిపోయిన ై ునిచూస్తూ వెర్రి వాడిలా నిలబడ్డాడు సుధాకర్.

*       *       *

కాలచక్రంలో ఐదేళ్ళు గడిచాయి. ఈలోగా జానకి తల్లిదండ్రులు-సుధాకర్. రామం జానకిలను కలపాలని చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమయి పోయాయి. తనని క్షమార్పణ కోరితే కాని వెళ్ళనని జానకి. ఆమె తప్పు యిందని వప్పుకుంటే తనకేం అభ్యంతరంలేదని రామం ఇద్దరికిద్దరూ పంతాలుపట్టి బింకంగా రాజీకి అంగీకరించక పోయేసరికి అందరూ విస్పృహతో వదిలేశారు ఇద్దరినీ. కాలం ముందుకు సాగుతూనే వుంది. జానకికి నాలుగేళ్ళ పాప ఇప్పుడు.

అనుకోకుండా ఐదేళ్ళ తరువాత జానకి, రామం రైలులో కలిశారు. మొదట రామం జానకిని చూసి మొహం చిట్లించి తల తిప్పుకున్నాడు. తరువాత వద్దను కుంటూనే జానకిని, జానకికి పక్కనున్న పాపని చూశాడు. రామాన్నిచూపి జానకి చిరునవ్వుతో 'బాగున్నారా'అంటూ ఆమే ముందు పలకరించింది. జవాబు చెప్పకూడదను కుంటూనే అప్రయత్నంగా 'ఊ' అన్నాడు. కుతూహలం చంపుకోలేక 'నీ కూతురా' అన్నాడు పాపని చూపి. జానకి చిరునవ్వుతో 'ఊ' అంది. 'పెళ్ళిచేసుకున్నావన్నమాట!' అసూయగా చూశాడు. 'ఊ' అంది జానకి నవ్వి. 'ఎప్పుడు?' 'చాలా రోజులయింది' అంది జానకి. 'హు' అన్నాడు రామం.

"సుధాకర్‌నా- నాకు తెలుసు చేసుకుంటావని. నా అనుమానం వట్టి అపోహేమోనని ఇన్నాళ్ళు కాస్త బాధపడ్డాను. నాకు బాధ తప్పించావు థేంక్స్." హేళనగా అని మొహం తిప్పుకున్నాడు. రైలు ఏదో స్టేషనులో ఆగగానే మరో కంపార్టుమెంటులోకి మారిపోయాడు రామం. ఆ సంఘటనతో ఇద్దరికిద్దరికి ఒకరిపట్ల ఒకరికి మిగిలిన కాస్త గౌరవం. అభిమానం ఏమన్నావుంటే పూర్తిగా తుడుచుకు పోయింది.

*       *       *

"వాంట్ టూ టాక్ విత్‌యూ కమ్ ఇమ్మీడియట్లీ" అన్న టెలిగ్రాం జానకినించి ఇరవై ఏళ్ళ తరువాత అందుకున్న రామం ఆశ్చర్యచకితుడయ్యాడు.

ఆనాడు రైలులో జానకిని చూసాక- ఆమెపట్ల ద్వేషం పెరిగి ఆ ఆవేశంలో రామం ముందు వెనకలు ఆలోచించకుండా వెంటనే మరో పెళ్ళిచేసుకున్నాడు. జానకితో పూర్తిగా తెగతెంపులు అయిపోయి నట్టు కొత్తజీవితం ప్రారంభించాడు.

మరో రెండేళ్ళ తరువాత అనుకోకుండా సుధాకర్‌ని కలిశాడు రామం. జానకి వెళ్ళిన తరువాత ఆ సంఘటన తరువాత సుధాకర్ రామంని కనీసం చూడనుకూడ చూడలేదు. వెంటనే రెండు నెలలు శలవు తీసుకుని వెళ్ళిపోయి ఆ తరువాత అక్కడనించి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. సుధాకర్‌ని చూపి రామం కసిగా 'ఓహో- ఎన్నాళ్ళకి దర్శనభాగ్యం. జానకి కులాసానా. మీ అమ్మాయి క్షేమమా?' అన్నాడు. సుధాకర్ తిరస్కారంగా చూపి 'జానకి, ఆమె కూతురు క్షేమ సమాచారాలపట్ల నీకామాత్రం ఆసక్తి వున్నందుకు సంతోషం. కాని నీ భార్య నీ కూతురు క్షేమసమాచారం గురించి అడగవలసింది నన్ను కాదు' అన్నాడు కటువుగా. రామం తెల్లపోయాడు. 'ఏమిటి- ఏమం టున్నావు. నా కూతురా!' అన్నాడు 'ఆ, అక్షరాలా నీ కూతురు. జాన

కింట్లోంచి వెళ్ళిపోయేనాటికి గర్భవతి
తెలియదు. తరువాత ఎనిమిదినెలలకి
"అబద్ధం. జానకి.... మీకు
గట్టాలని చూస్తున్నారు. జానకి నీ
అవబోయాడు, 'షటప్- వాగకు-
నీవు జానకిని చూసి అడిగిన ప్రశ్నల
దిని చూడలేదు నేను. పెళ్ళంటే- ఆ
దానికి రెండో పెళ్ళి అంత సుళ
చేసుకునే మొగధీరుడు వున్నాడనా నీ
బతికుండగా అతనిమించి చట్టబద్ధంగా
దని ఎలాఅనుకున్నావు.అంత పూలిషి
జానకి అప్పుడేకాదు. ఇప్పటికీ పెళ్లి చే
నీ కూతుర్ని పోషిస్తూ బతుకుతూంది
హలు ఇప్పటికైనా తొలగించుకో"
"మరి- మరి- మీ ఇద్దరూ
వెర్రివాడిలా అన్నాడు రామం.
"హు. నీ కర్థమైంది అంతే
నేను మరిది. సోదరసమానుడిని ఏ
నీతో ఇమ్మలో మాట్లాడకూడదనుకున్నా
అపోహ మాత్రమే అని నీ అంతట
తెలుసుకో ప్రయత్నించలేదు గనక చె
ఐ డోంట్ వాంట్ టూ మీట్ యు
తిప్పుకు వెళ్లిపోయాడు.
జానకి గురించిన నిజాలు
ష్టయింది. పశ్చాత్తాపం మొదలైంది
అవలే తనని క్షమించని జానకి ఇప్పు
ఎంతమాత్రం క్షమించదు! జానకి బ
ఇంక తమ మార్గాలు ఎంతమాత్రం
దల్లా ఇన్నాళ్లూ రామం ఏదోలా బాధ
ఇరవై ఏళ్ళ తరువాత జాన
వింతగా తోచింది. ఇన్నాళ్ళ తరువా

అన్న సంగతి ఆమెకీ అప్పటికి
ట్టింది నీ కూతురు."
పుట్టిన కూతుర్ని నాకు అంట
ఇద్దరూ....' ఆవేశంగా ఏదో
నకి చెప్పింది. ఆరోజు రైల్లో
నీలాంటి చదువుకున్న మూర్ఖు
దులో ఒకసారి పెళ్ళయిన ఆడ
నుకున్నావా. అంత త్వరలో
ద్దేశం. ఒకవేళ చేసుకున్నా భర్త
విడిపోకుండా ఆమెపెళ్ళాడగల
స్టుపిడ్‌లా ఎలాఊహించావు.
కోలేదు. ఉద్యోగం చేసుకుంటూ
ర్థమైందా ఆమె గురించిన అపో
సుధాకర్ తీవ్రంగా అన్నాడు.
పెళ్లిచేసుకోలేదా. అవునందే"
జానకి నాకు వదిన. ఆమెని
తే మా మధ్యవున్న బంధం.
ను. కాని మాగురించిన నీ అపోహ
నీవు ఇప్పటికీ గ్రహించలేదు.
ప్పల్సి వచ్చింది. నో, గుడ్‌బై
ఎగైన్" సుధాకర్ మొహం
న్నాక రామానికి మతిపోయి
కాని చాలా ఆలస్యం అయింది.
రెండో పెళ్ళిచేసుకున్న తనని
కు తనది పూర్తిగా వేరయింది.
వ్వు. జానకి గుర్తు వచ్చినప్పు
స్తూనే వున్నాడు.
తనతో మాట్లాడాలనుకోడం
తన అవసరం ఏమివచ్చింది!!

* * *

ఇరవై ఏళ్ళ తరువాత రామ
గలిగాడు. మాట్లాడాలని పిలిచిన
ఆమె ఉత్తరం మాత్రం చదువుకో
వుంది. "నవమాసాలు మోసి, కని,
తల్లికి యీయని స్థానం. హక్కులు
మన సంఘమేకాదు ప్రపంచంలో ఎ
లేని బిడ్డలపట్ల సంఘానికి సానుభూ
ఎవరో తెలీని బిడ్డలకి సంఘంలో
ఎవరో తెలీని బిడ్డలని సంఘం క్షమిం
ఇన్నాళ్ళకి తెలుసుకున్నాను. తెలుసు
ఆమె సుఖసంతోషాలకోసం. ఆమె
అనలేక, నా ఆత్మాభిమానాన్ని, ఆత్మ
పెట్టుకుని ఇది మీకు రాస్తున్నాను.

జానకి శవాన్ని మాత్రం చూడ
నకితో మాట్లాడలేకపోయాడు.
లిగాడు, ఉత్తరం క్లుప్తంగా
కష్టకష్టాలుపడి బిడ్డను పెంచిన
తండ్రికి ఇచ్చింది మన సంఘం-
డా అంతే!! లోకంలో తల్లి
ఆదరణ వుంటుంది. తల్లి
నం వుంటుంది కాని తండ్రి
ను, ఆదరించదు అన్న సత్యం
న్నాక నా కూతూరు కోసం,
సృష్టిలో ఇంకా నేరస్థురాలిని
రవాన్ని కన్న బిడ్డకోసం బలి

ఆమె మీ కూతురన్న సత్యం సుధాకర్ ద్వారా మీరు తెలుసుకున్నారన్న నిజం నాకు తెలుసు. నేను ఇంట్లోంచి వెళ్లేరోజు మీ బిడ్డకి తల్లిని కాబోతున్నానన్న సత్యం తెలిసివుంటే యీ కథ ఇలా వుండేది కాదేమో- నే నీ ఉత్తరం రాయాల్సిన అవసరం వుండేది కాదేమో! బిడ్డపుట్టాక అందరూ ఎంత చెప్పినా వేడిరక్తం పొంగులో, ఆవేశంలో నా బిడ్డని తండ్రి లేకుండానే పెంచుకోగలనన్నాను. అన్న మాట ప్రకారం ఈనాటివరకు తండ్రి పేరు తెలీకుండా, తండ్రి అవసరం, తోడు లేకుండానే పెంచుకున్నాను. కాని దేముడూ మగాడే గనక ఆడదానికింత ఆత్మవిశ్వాసం వుండకూడదనుకున్నాడు కాబోలు ఆఖరికి నా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి కల్పించాడు. మనం ఎంత మారుతున్నాం, పురోగమిస్తున్నాం అనుకున్నా అది అంతా వేషభాషలతో తప్ప ఆచారాలలో, కట్టుబాట్లలో మార్పులేదన్న సత్యం, తల్లి చేసిన తప్పు. తప్పు కాకపోయినా సంఘం కూతురిమీద రుద్దుతుందని తెలుసుకున్నాను. పరువుగల యింటపుట్టినా, విద్యా సంస్కారం వున్నా, గౌరవంగా బతుకుతున్నా- కేవలం తండ్రి దగ్గరలేని కారణంగా నాబిడ్డ పాతికేళ్లు వచ్చినా అవివాహితగానే మిగిలింది. అందుకు కారణం నేనన్న సంగతి గ్రహించి నా సర్వస్వంధారపోసి పెంచిన నా కూతురే ఈనాడు నన్ను ద్వేషిస్తూంది. అప్పటికి నేను ఓడిపోయానన్న సత్యం గుర్తించలేకపోయాను.

ఎన్నియుగాలు గడిచినా ఆడదాని కథ మారలేదు. మారదు. అలనాటి సీత మొదలు ఈనాటి జానకి వరకు ఈ అవమానం, అవహేళనలు ఎదుర్కొంటూనే వుంది. ఎదురు దెబ్బలు తింటూనే వుంది. ఆఖరికి ప్రకృతి చేతిలో ఓడిపోతూనే వుంది.

ఎన్నిసార్లు రామాయణం విన్నా, చదివినా సీతాదేవి అన్నికష్టాలు భరించి ఆఖరికి భర్తని కలుసుకుని భర్తా బిడ్డలతో సుఖంగా బతికే తరుణం ఆసన్నమయినప్పుడు కోరి తన జీవితాన్ని ఎందుకు పరిసమాప్తి చేసుకుందో అర్థంగాలేదు. ఎందర్ని అడిగినా ఆ సందేహ నివృత్తి కాలేదు. రెండుసార్లు అవమానించి నిర్దాక్షిణ్యంగా (కారణం ఏదయినా గాని) అడవులకి పంపిన భర్త మరోసారి ఇంకెవరికోసమో మళ్ళీ ఆ పని చెయ్యడా అన్న అనుమానంవల్లా - సుఖపడవలసిన సమయం అంటే కన్నీరే నింపుకుని తల్లిగా తన కర్తవ్యం పూర్తిచేసి బిడ్డలని తండ్రికి అప్పగించాను ఇంకేముంది అన్న విరక్తా - లేక జీవితంలో అన్ని కష్టాలు సహించి ఆఖరి క్షణంలో ఆత్మాభిమానం, ఆత్మగౌరవం పోగొట్టుకోవలసిన అవసరం కనపడక తన వ్యక్తిత్వం నిలుపుకోవాలని అలా చేసిందా? ఎన్నటికీ జవాబు దొరకని ప్రశ్నే అయింది ఇన్నాళ్ళూ.

కాని ఈనాడు సీతాదేవి అలా ఎందుకు చేసిందో అర్థం అయింది. సీతాదేవి పతివ్రత గనక కావాలనుకున్న క్షణంలో భూదేవి వడిలో ఆశ్రయం సంపాదించుకుంది, కాని ఈ జానకి అంతటి పతివ్రత కాదు కనక స్లీపింగ్ టాబ్లెట్స్ ఆశ్రయించుకుంది.

నా టెలిగ్రాం అందగానే వచ్చి మీ కుమార్తె బాధ్యత స్వీకరిస్తారన్న నమ్మకంతో నిశ్చింతగా దాటిపోతున్నాను. లోకం తల్లిలేని బిడ్డని తప్పక ఆదరిస్తుంది కనక ఆమె వివాహం మీకో సమస్యకాదు.

నా యీ పని అహంకారానికి చిహ్నం అనుకోండి. ఆత్మాభిమానానికి నిదర్శనం అనుకోండి - మీ ఇష్టం వచ్చిన పేరుపెట్టండి-
వుంటా" జానకి.

★